**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ
**తేదీ : మార్చి 31, 2017**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

**విషయం : రవాణా రంగం పన్నులు, ఫీజుల పెంపును రద్దు చేయాలని, లారీల సమ్మె పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ...**

ఆర్థిక రంగ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే రవాణారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేస్తున్న వివిధ రకాల పన్నులు, ఫీజులు లారీ యజమానుల పాలిట శాపంగా మారాయి. థర్డ్ పార్టీ ప్రీమియం 50 శాతానికి పెంచితే, ఫైనాన్స్ ఎండార్స్‌మెంట్ ఫీజు రూ.100 నుండి ఏకంగా రూ.3000లకు పెంచారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే డీజిల్ లీటరుకు రూ.4అదనంగా వ్యాట్ వసూలు చేస్తున్నారు. వీటి వల్ల సంవత్సరానికి ఒక లారీకి రూ.35,000లకు పైగా పన్నుల రూపేణా చెల్లించారు. ఇది చాలదా అన్నట్లు లేట్ పెనాల్టీల పేరుతో లారీ యజమానులపై భారాలు వేస్తున్నారు. ఇటువంటి భారాల వల్ల రవాణా రంగం కుదేలవుతుంది.

రవాణా రంగంపై పడుతున్న భారాలు పరోక్షంగా సరుకు రవాణా ఛార్జీల పెంపుకు దారితీస్తాయి. ఫలితంగా నిత్యావసరాల ధరలు కూడా పెరుగుతాయి. అంతిమంగా ఈ భారాలన్నీ సామాన్య ప్రజల మీదే పడతాయి. ప్రస్తుతం జరుగుతున్న సమ్మె వల్ల కూడా సరుకుల ధరలు పెరుగుతాయి. అందువల్ల ప్రభుత్వం వెంటనే రవాణా రంగంపై వేసిన భారాలు ఉపసంహరించుకోవాలని, లారీ యజమానుల సంఘాలతో చర్చలు జరిపి సమ్మె విరమింపజేయాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి